



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఎన్టీఆర్ కృష్ణా





లోతట్టు ప్రాంతాలపై

# పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

- క్షేత్రస్థాయిలో అందుబాటులో అధికారుల బృందాలు
- వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఇబ్రహీంపట్నం, జులై 31, మేజర్ న్యూస్ :** పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చిన లంక, పెద్ద లంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను మిగతా 2లో

జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విచారణ




- తాడంకి పరిధిలో పుట్టుకు వచ్చిన రియల్ ఎస్టేట్ వెంచర్
- నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యక్ష్యమైన విద్యుత్ లైన్లు?

మచిలీపట్నం మేజర్ న్యూస్ : మరి అసలు అనుమతులు ఏమి లేని అక్రమ లేఅవుట్ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సహకారంలా.! అనధికారికంగా రూపు దిద్దుకున్న వెంచర్ లో అధికారికంగా విద్యుత్ లైన్లు నిబంధనలకు విరుద్ధంగా ఎలా ప్రత్యక్ష్యమయ్యాయి..? అని ప్రశ్నిస్తున్నారు 8





# అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల సేవలు

- నిరంతర పర్యవేక్షణ, విస్తృత తనిఖీలతో నిఘా
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, జులై 31, మేజర్ న్యూస్ :** జిల్లాలో అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా సేవలందించడం జరుగుతోందని.. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా నిరాటంకంగా సరుకుల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సరుకులు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న రైస్ కార్డుల సేవలు, కార్డుదారులకు అందిస్తున్న సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం, బియ్యం నాణ్యతా పరీక్ష ప్రక్రియ మిగతా 2లో...

సుపరిపాలనలో తొలి అడుగుకి ప్రజల నుండి

## మంచి స్పందన

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్



వివరాలు 4 లో

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ, బ్యాంకులు

## సమన్వయంతో పనిచేయాలి

5 లో





(మొదటిపేజీ తరువాయి)

## లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం




అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధ్ధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటి వాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

## అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల సేవలు

తదితరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 957 రేషన్ దుకాణాల పరిధిలో 5,90,000 రైస్‌కార్డులున్నాయని, ప్రతినెలా కార్డుదారులకు దాదాపు 8,400 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 52 గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా జరుగుతోందని.. దీపం 2.0 పథకాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. పౌర సరఫరాల శాఖ సేవల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు నిరంతర పర్యవేక్షణతో పాటు క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లు జవాబుదారీతనంతో పనిచేసేలా చూస్తున్నట్లు వెల్లడించారు. కొత్త రైస్ కార్డులు, రేషన్ కార్డులో సభ్యుల చేరిక, అడ్రస్ మార్పు, ఆధార్ సీడింగ్ తదితర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:** గుడిమెట్ల శ్రీ ద్వారకా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనం పొందారు. వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించింది. తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి స్వామి వారి కృపాకటాక్షాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, శ్రీ ద్వారకా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి విశేషతను గురించి వివరించారు. "శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కోర్కెలను తీర్చే కల్పవృక్షం, కష్టాలను తొలగించే కామధేనువు. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం భక్తుల మనస్సులో ఆధ్యాత్మిక శాంతిని, సౌభాగ్యాన్ని నింపుతుంది. స్వామి వారి దివ్య మంగళ స్వరూపం ఈ ప్రాంత ప్రజలకు సదా రక్షణగా నిలుస్తుంది," అని ఆమె పేర్కొన్నారు.అనంతరం, అన్నదాన కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమం గుడిమెట్లలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది,, సౌమ్య భక్తిపూర్వక పాల్గొనడం భక్తులకు స్ఫూర్తినిచ్చింది. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, భక్తులు మహిళలు స్థానికులు గ్రామస్తులు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక, సామిల్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, వెంకటరెడ్డి స్కూల్ రోడ్డు, కృష్ణలంక సర్వీస్ రోడ్డు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణలంకలో పారిశుధ్య నిర్వహణ చేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి పనిముట్లు సరైనవి, ఉన్నాయా లేవా, తోపుడు బళ్ళు సరిపడ ఉన్నాయా లేవా, వ్యర్థ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రపరుస్తున్నారా లేదా, డ్రైన్లలో వ్యర్థాలు తొలగిస్తున్నారా లేదా వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వ్యర్థాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే, వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, నగర పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉన్నత స్థాయిని నిలబెట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులు అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలి



**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నది పరివాహక తీర ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల కోసం బయటకు వెళ్లేటప్పుడు చెట్ల కింద ఆగకుండా జాగ్రత్త వహించాలని, పశువులను సురక్షితంగా చూసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు. గురువారం నాడు తన కార్యాలయంలో జరిగిన ఒక ప్రకటనలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు.వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు చేపల వేటకు ఎవరూ వెళ్లవద్దని ఆమె సూచించారు. అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు సకాలంలో సమాచారం అందించి, వారిని అప్రమత్తం చేయాలని ఆమె కోరారు. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం వర్షాల వల్ల ఏర్పడే ప్రమాదాలను నివారించేందుకు అందరూ జాగ్రత్తగా ఉండాలి," అని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఇటీవల భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల ప్రకారం, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## కృష్ణనదీ ప్రవాహాన్ని పరిశీలించిన ఆర్డిఓ బాలకృష్ణ



నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:ఎగువ ప్రాజెక్టుల నుండి భారీగా వరదలు వస్తున్న కారణంగా, పులిచింతల ప్రాజెక్టు నుండి ప్రకాశం బ్యారేజీ వైపు వరద నీరు విడుదల అవుతోంది.నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే. బాలకృష్ణ చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి, కాసారాబాద గ్రామాలను సందర్శించి, కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా, ఆయన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, నది పరిసర ప్రాంతాల్లో అనవసరంగా తిరగకూడదు, పడవ ప్రయాణాలు చేయరాదు, ఈతకు వెళ్లరాదు అని సూచించారు.అలాగే సంబంధిత రెవిన్యూ, పోలీసు, గ్రామస్థాయి అధికారులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పామర్రులో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ



**పామర్రు జులై 31 మేజర్ న్యూస్ :** మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారిపై పామర్రు వద్ద స్థానిక ఎస్సై వి రాజేంద్రప్రసాద్ గురువారం సాయంత్రం వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్, లైసెన్స్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాలు లేని వాహన యజమానులకు జరిమానాలు విధించారు. మరోసారి ధ్రువపత్రాలు లేకుండా రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వారికి సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు ట్రైనీ ఎస్సై ఎల్.సత్య కళ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని 67 మంది లబ్ధిదారులకు రూ.48,54,594లు సహాయాన్ని చెక్కులు, ఎల్ఓసీల రూపంలో అందచేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 454 మందికి రూ.3,25,08,045లు అందచేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వంలో వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం కోసం దరఖాస్తు చేసిన నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సాధ్యమైనంత వేగంగా ఆర్థిక సహాయం, ఎల్ఓసీలు అందచేయటం ద్వారా సీఎం చంద్రబాబు పేద కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు.

# రైతులను కన్నీరు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం



**పమిడిముక్కల జులై 31 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజవర్గ పరిధిలోని పమిడిముక్కల తహసీల్దార్ కార్యా లయం వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఏర్పడిన యూరియా కొరతవలన మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ గురువారం తహసిల్దార్ సిహెచ్. నవీన్ కుమార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతును కన్నీరు పెట్టిస్తోందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ లో ఎరువుల కృతిమ కొరత సృష్టించి రైతుల కంట కన్నీరు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కావాల్సిన మొత్తంలో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందించటంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొన్ని సొసైటీల్లో కొంత మంది పెద్దలు చెప్పిన రైతులకే ఎక్కువగా ఇవ్వటంతో చిన్న, సన్న కారు రైతులు, కౌలు రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఎరువుల షాపులో యూరియా కావాలని రైతులు అడుగుతుంటే లింక్ పెట్టి కాంప్లెక్స్, గుళికలు అంటగట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిపై ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కైలా అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, నాయకులు శొంఠి వెంకటేశ్వరరావు, లంకపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నదీ జలాలు కలుషితం... పట్టించుకోని అధికారులు







**నాగాయలంక జూలై/31 మేజర్ న్యూస్:** నాగాయలంక గ్రామమునకు అతి సమీపంలో కృష్ణానది ప్రవహించుతున్నది వరద ప్రవాహము చేత నాగాయ లంక గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలోని వ్యర్ధాలను,హాస్పిటల్స్ లో వాడిపడవేసినఇంజక్షన్ సూదులను,బ్రాందీ షాపులలో పగిలిపోయిన బీరు సీసా గాజు పెంకులు,గ్రామంలోని కుళ్ళిపోయిన చెత్తను సేకరించి నది ఒడ్డున ఉన్నభూములలో వేయుచున్నారు. దీని ప్రభావం చేత నదీజలాలులోనికి వచ్చు నీరు బంగాళాఖాతము దగ్గరగా సముద్రపు నీరుప్రవేశించి ఆటు-పోటుకు గురి అవుటచేత నదిజలాలు కలుషితము అవుచున్నవి. క్రిష్ణానదికి ప్రకాశం బ్యారేజ్ నుండి వరద నీరు వచ్చుట వల్లన ఎక్కువగా నీరు వచ్చి కరకట్ట దిగువ ప్రాంతాలలో గల భూములలో గ్రామ పంచాయితీ అధికారులు వేయించిన టువంటిఉన్న వ్యర్ధాలు మొత్తం బంగాళాఖాతం వద్ద సముద్రములోకలిసి మత్య సంపద,నాశనము అవుతు చేపలు, రొయ్యలు,నీటిపైనతెలి మత్య కారులు, నది జలాలు పైన ఆధారపడి జీవించే ప్రజలు జీవన ఆదారములేక కొన్ని రోజులు ఇబ్బందులు పడుచున్నారు.వాతావరణ పరిస్థితులప్రభావము చేత నదిలోనికి వ్యర్ధాలు చేరుట చేత, పొల్యూషన్ ఏర్పడి సునామీలు, భూకంపాలు వచ్చుచ న్నవని, పులిగడ్డ వారదివద్ద నుండి గుల్లల మోత సముద్రపు కర్రకట్ట ( వరద ప్రవాహం గ్రామాలలోనికిరాకుండా)వరకు దీవిసీమ కృష్ణాకరకట్ట ఆక్రమణలకు గురిఅయ్యి కొంతభాగం ఎత్తునుతొలగించి, నివాసయోగ్యముగామార్చు చేసుకోని, గ్రామ పంచాయతీ అధికారుల ప్రోత్సాహముతో విద్యుత్ కనెక్షన్లు పొంది కృష్ణానది కరగట్టును ధ్వంసం చేయుచున్నారు.ప్రకాశం బ్యారేజీ నుండి వరద ప్రవాహము నీరువచ్చుట చేత అధికారులుహెచ్చరికలు చేయుచున్నారు. అధికారులకు మాత్రంవరదలేని సమయంలో చేసే తప్పులు మాత్రం కనుపడు టలేదు.గత సంవత్సరం వరద ప్రవాహము చేత నాగాయలంక గ్రామంలోని సాలిపేట బజారులో గల కృష్ణా నది కరగట్టభాగము కొంత మేర తెగి గ్రామ ప్రజలకు నిద్రాహారాలు లేకుండా చేసి ఉన్నది ప్రజలు ఇసుక మూటలు,మట్టి బస్తాలు వేసి గండిపడిన భాగమును పూడిపించి ఉన్నారు కానీ ఇప్పటివరకు అచ్చట ఏ విధమైన మరమత్తు పనులు చేయించి ఉండలేదు.మరలకృష్ణ నదికివరదవచ్చు చున్నది అనేసమచారంతోనాగాయలంక మండలములోని అధికారులు మండ లంలోని తీర ప్రాంత ప్రజలను అప్రమత్తంచేయనున్నారు. గ్రామస్తులు, ప్రజలు రష్యా దేశం మాదిరిగా సముద్ర ప్రవాహములో సునామి వచ్చి సముద్రపుకెర టాలు, ఉప్పొంగితే కరకట్ట ఎత్తుకూడా లేదు నదిజలాలు కలుషితము అవుచున్నాయి అని దీవిసిమ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## హజ్ యాత్రికులకు చంద్రబాబు లక్ష రూపాయల నజరానా



**పెడన,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లి తిరిగి వచ్చియాత్ర ముగిసిన అనంతరం లక్ష రూపాయలు నజరానా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని హజ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ షేక్ హాజీ హాసన్ భాష తెలిపారు. ఈ మేరకు స్థానిక ఐదవ వార్డ్ లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాసన్ భాష మాట్లాడుతూ హజ్ యాత్రకు ఇంత గొప్ప నజరానా ముఖ్యమంత్రి ప్రకటించిన వెంటనే మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్ వెంటనే రాష్ట్రంలో ఉన్న అందరి ముస్లిం మైనార్టీలకు పెద్దలకు తెలియపరిచారని మీడియా ద్వారా సమాచారాన్ని అందించారని పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా పెడనలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు కలిసి ఈ సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముస్లిం మైనారిటీలు మక్కా వెళ్లడానికి సౌదీ నుండి నోటిఫికేషన్ వచ్చిన తర్వాత సెంట్రల్ హజ్ కమిటీ వారు రిలీజ్ చేశారని మక్కా వెళ్లేవాళ్లు ఈనెల 31 వరకు సమయం ఉన్నదని అన్ని జిల్లాలు తిరిగి సొసైటీ వారికి ఆన్లైన్ పూర్తి చేయాలని కోరామని అన్నారు. దీంతో ఆన్లైన్ ప్రక్రియ కొద్దిగా ఆలస్యం అయినందున మరల 20 రోజులు ఈ యొక్క సమయాన్ని పొడిగించాలని మైనారిటీ మినిస్టర్ ఫరూక్ ద్వారా సెంట్రల్‌ని కోరడం జరిగిందని వెల్లడించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ఈ యొక్క కార్యక్రమాన్ని పట్టణంలోనూ నియోజవర్గంలోనూ మండలాల్లోనూ గడపగడపకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ బుల్లయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు యక్కల శ్యామలరావు, అబ్దుల్ కధీర్ రెహమాన్ బేగ్ (పూల బాబు ) బక్షు బేగ్ అబ్దుల్ గఫార్ వాబ్ ఖాన్ హామీదుల్ల ఎండి సులేమాన్ దాదా పరస జితేంద్ర కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు ) తదితరులు ఉన్నారు.

# సింగలూరు నీటి సమస్య పరిష్కారంవైపు ఎంపిడిఓ చర్యలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 31 :** గుడ్లవల్లేరు మండలం, చంద్రాల శివారు సింగలూరు వాసులకు మంచినీటి సమస్య పరిష్కారం వైపు పనిచేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ హామీ యిచ్చారు. గ్రామ మంచినీటి చెరువుకు నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, గ్రామస్తులు మంగళవారం ఎంపిడిఓ కు వినతిచేసారు. స్పందించిన ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో ఏజెఎల్ నరసింహారావు, కార్యదర్శి రాజేంద్ర లతో కలసి గురువారం సింగలూరు గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, కలుషిత తాగునీటి సమస్య వల్ల చర్మవ్యాధులు వస్తున్నాయని, చర్మ వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతుందని స్థానిక మహిళలు అధికారులకు విన్నవించారు. పంట పొలాల నుంచి వచ్చే మురుగు మంచినీటి చెరువులోకి చేరటం వలన ఈ వ్యాధులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తూ, గ్రామ మంచినీటి చెరువుకు రక్షణ లేక పశువులు దిగుతున్నాయని, చెరువుకు అధికారులు సర్వే చేయించినట్లు, ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఏడు దశాబ్దాలుగా గతంలో ఒక ప్రైవేటు బోదె నుంచి కాకుండా కొత్తగా తాగునీటిని చెరువుకు వేరే బోదె నుంచి పంచాయితీ అందిస్తుందని, ఈ బోదెలో పొలాల నుంచి వచ్చే మురుగు నీరంతా కలుస్తుందని, ఆ కారణంగా మంచినీరు కలుషితమైన చెరువులోకి చేరుతుందన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుని తమ గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. గ్రామస్తుల వినతికి స్పందించిన ఎంపీడీఓ ఇమ్రాన్ చర్యలు చేపట్టి సమస్యా పరిష్కారం వైపు పని చేస్తామని హామీ యిస్తూనే, ప్రైవేటు బోదె సంబంధిత రైతులు, గ్రామస్తులు కూర్చొని మాట్లాడుకునేందుకు వెనువెంటనే చర్యలు చేపట్టడం గమనార్హం. గ్రామ సర్పంచ్ కాలిశెట్టి అర్జునరావు, గ్రామస్తులు ఉద్దంటి నాగ మలేశ్వరరావు, మాచర్ల రమణయ్య,తుమ్మలచర్ల లక్ష్మణరావు, బిట్రా అర్జునరావు, కోట పైడేశ్వరరావు, ఆకురాతి హనుమంతరావు, నందం రమణ, మాచర్ల పెద్దిరాజులు, ఆకురాతి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7కు విశేష స్పందన



**విజయవాడ మేజర్ న్యూస్:** భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 కోసం అపూర్వమైన డిమాండ్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మార్కెట్లలో ఈ స్మార్ట్‌ఫోన్ 'అవుట్-ఆఫ్-స్టాక్'గా ఉంది. అపూర్వమైన ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ నోయిడాలోని దాని తయారీ కర్మాగారంలో అవసరమైన చర్యలు తీసుకుంటోంది. సామ్‌సంగ్ ఇండియా, ఇంతకు ముందు తమ ఏడవ తరం ఫోల్డబుల్స్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్ఈ కోసం భారతదేశంలో కేవలం 48 గంటల్లో రికార్డు స్థాయిలో 2.10 లక్షల ప్రీ-ఆర్డర్‌లను అందుకున్నట్లు ప్రకటించింది. ఇది భారతదేశంలో ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్స్, వేగవంతంగా ప్రధాన స్రవంతిలోకి రావడాన్ని సూచిస్తుంది.

## మాజీ సర్పంచ్ కోటేశ్వరరావుకు ఘన నివాళి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ గ్రామం మాజీ సర్పంచ్ సంకుల కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా, మాజీ శాసనసభ్యులు పాటూరి రామయ్య, ఉప్పులేటి కల్పనలు కోటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా కోటేశ్వరరావు మొవ్వ గ్రామానికి ఎనలేని సేవలు అందించారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## శిక్షణ సమయంలో విషయాలను ఏకాగ్రతతో అవగాహన చేసుకోండి : ఎండిఓ జె.ఉమాదేవి



**పెదపారుపూడి జులై 31 మేజర్ న్యూస్:** శిక్షణ సమయంలో ఏకాగ్రతతో విషయాలు అవగాహన చేసుకుంటే ఆచరణ సమయం లో పని సులభం అవుతుందని పెదపారుపూడి ఎంపీడీఓ జె.విమాదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ ఉప అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన హ స్వామిత్వ ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లోని 6 సచివాలయముల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలు రెండవ విడత స్వామిత్వ సర్వేకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఆగస్టు 1వ తేదీన సంబంధిత గ్రామ పంచాయతీలలో గ్రామసభలు జరపడం ద్వారా స్వామిత్వ సర్వే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పని చేయవలసి ఉందన్నారు. ఉదయం సెషన్ లో పిపీటి ద్వారా థియరీ, మధ్యాహ్నం సెషన్ లో క్షేత్ర స్థాయిలో సర్వే చేసే విధానం శిక్షకులుగా వచ్చిన వచ్చిన సర్వే అసిస్టెంట్లు నాగలక్ష్మి, లాలిత్యలు శిక్షణ ఇచ్చిన ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్సులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### మండలంలో నూతనంగా 88 పెన్షన్లు మంజూరు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలో నూతనంగా 88 పెన్షన్లు మంజూరైనట్లు ఇంచార్జ్ ఎంపీడీవో వనజ తెలిపారు. గురువారం ఆమె తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలలో 748 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నూతనంగా మంజూరయ్యాయి అన్నారు. వాటిలో అవనిగడ్డలో 88. నాగాయలంక 151. కోడూరు 121, మోపిదేవి 97. చల్లపల్లి 137. ఘంటసాల 154 మంజూరయ్యాయి అన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు నూతనంగా మంజూరైన పెన్షన్లు అవనిగడ్డలో 88 కాగా వాటిని శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతులమీదుగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగే కార్యక్రమంలో మండలములోని పెన్షన్ దారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



## అధ్యాపక వృత్తికే వన్నితెచ్చిన అట్లూరి

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం హనుమంతరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి ఇంగ్లీష్ డిగ్రీ కాలేజ్ ఆయన నోబుల్ కళాశాలలో 46 సం.లు కామర్స్ అధ్యాపకులుగా కొన్ని వేల మందికి విద్యా బోధన చేసిన "అట్లూరి సత్యనారాయణ ప్రసాద్" అధ్యాపక వృత్తికి వన్నెతెచ్చారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్.ఎస్.ఎస్. వి.డి. హనుమంతరావు అన్నారు. గురువారం మచిలీపట్నంలో అట్లూరి పూర్వ విద్యార్థిగా దశ దిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.అట్లూరి వద్ద విద్యను అభ్యసించిన తాను, దేశ విదేశాలలో ఎందరో విద్యార్థులు స్థిరపడ్డారని హనుమంతరావు అన్నారు. నోబుల్ కళాశాలలో గుర్తుపెట్టుకునే అతికొద్దీ మంది అధ్యాపకులలో అట్లూరి అగ్రస్థానం పొందారని హనుమంతరావు అన్నారు. తన జీతంలోనే పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి చదివించిన మహనీయుడు అట్లూరి సత్యనారాయణ ప్రసాద్ అని, విద్యారంగంలో ఆయన పేరు చిర స్థాయిగా ఉంటుందని అన్నారు. అట్లూరి సత్యనారాయణ ప్రసాదుకు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఎల్ఐసి రిటైర్డ్ మేనేజర్ జాస్తి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, వేమూరి ఈశ్వర్ నడుకుదిటి అర్జున జనసేన పార్టీ నాయకులు చిలంకుర్తి పృధ్వి ప్రసన్న, సిటీ కేబుల్ గోవింద్, లంకి శెట్టి సాయిబాబు, యు. టి. ఎఫ్. మాజీ కార్యదర్శి అమ్ముల నాగరాజు, నోబుల్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది పూర్వ విద్యార్థులు పాల్గొని అట్లూరి కి ఘనంగా నివాళులర్పించారు

## ఒంటరి మహిళల పెన్షన్‌లు తక్షణమే విడుదల అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఒంటరి మహిళల పెన్షన్ లు వైసీపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిన సంగతి గుర్తు చేస్తూ మచిలీపట్నం నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న 137 పెన్షన్‌లు విడుదల చెయ్యాలని ముఖ్యంగా ఒంటరి మహిళల పెన్షన్‌లు తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గళ్ళా తిమోతి కోరారు. 2023 సం. నుండి వితంతు పెన్షన్ లు వైసీపీ ప్రభుత్వం ఇవ్వకుండా ఒంటరి మహిళలను ఇబ్బంది పెట్టారని వారు రోజు గ్రామాల్లో మా వద్దకు వచ్చి మొరపెట్టుకోవడం వారికి వచ్చే నెలలో వస్తాయి, మరో నెలలో వస్తాయని సర్ది చెప్పడము తలనొప్పిగా మారిందన్నారు. వితంతు, ఒంటరి మహిళల పెన్షన్‌లు గ్రామానికి 4 నుండి 5 అలాగే ఉన్నాయని వాటి వలన కూటమి ప్రభుత్వ ప్రజల్లోకి వెళ్లడంలో కొంతమేర నష్టం జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు

## వైభవంగా ముగిసిన అష్టబంధన మహాసంప్రోక్షణ

### ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున



**విజయవాడ, జులై 31, మేజర్ న్యూస్ :** విజయవాడ, పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసినట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విశేష హోమాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి



కృషిచేసిన దాతలు, టీటీడీ అర్చక స్వాములు, వేద పండితులు, సేవకులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగుకి ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది







**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ భారతి నగర్ ఏరియాలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో చేపట్టిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్, తూర్పు నియోజకవర్గ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా భారతి నగర్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి పొందు పరచిన కర పత్రాలని ప్రజలకి అందించడమే కాకుండా వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం మొదటి నెలలోనే వృద్ధులకు 4 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయల పెంచిన పెన్షన్ లని, అలాగే తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు తల్లికి వందనం అందచేశామన్నారు. ప్రతి మహిళకి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నామని, అలాగే ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా అమలు కాబోతుందని కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం గురించి ప్రజలను అడుగుతుంటే సుపారిపాలన అందిస్తున్నారంటూ మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. తూర్పు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని ప్రతి గడపకు వెళ్తున్నామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడం తో పాటు స్థానిక సమస్యలని కూడా పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కూడా కట్టుబడి ఉన్నామని గద్దె క్రాంతి కుమార్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ పరిశీలకులు వెలగపూడి శంకరబాబు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గొల్లపూడి నాగేశ్వరావు, వడ్లపట్ల గోపాలకృష్ణ, మిక్కిలినేనిబుజ్జి, యెర్నెని వేదవ్యాస్, జాస్తి పూర్ణచంద్రరావు, యలమంచిలి పండు, కొర్రపాటి సురేంద్ర, చలసాని రోజా, త్రిపురనేని సౌజన్య, దేవరపల్లి ఆంజనేయులు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి సమాజ సేవా కార్యక్రమాల్లో ఎంతో ఘన చరిత్ర ఉంది




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి (ఐఆర్సిఎస్) సమాజ సేవా కార్యక్రమాల్లో ఎంతో ఘన చరిత్ర ఉందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు.గురువారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఇండియన్ నెట్ ఆఫ్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మానవత, నిస్పాక్షికత, తటస్థత, స్వతంత్రత, ఐక్యత, సార్వత్రికత, స్వచ్ఛంద సేవలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు సమాజసేవే పరమార్ధంగా సొసైటీ స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీ ఒక ఆణిముత్యంమని, వారు సమాజసేవ కార్యక్రమాలకు ఎంతగానో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని, అటువంటి వారు కలెక్టర్గా ఉన్నప్పుడు వచ్చే అవకాశాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొని జిల్లా యంత్రాంగం సహకారంతో జిల్లాలో మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇంకా చాలా మంచి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, ఇకనుంచి సొసైటీ మరింత మంచి పనితీరు కనపరిచేందుకు కృషి చేయాలన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారిని గుర్తించేందుకు, రెగ్యులర్ జిల్లా కలెక్టర్ వచ్చేంతవరకు కొత్త యాజమాన్యం కమిటీ ఎన్నికలు వాయిదా వేశామన్నారు.ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర పరిశీలకులు రామచంద్రరాజు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేసేవారే సొసైటీలో సభ్యులుగా ఉండాలని, కృష్ణాజిల్లా సొసైటీ సేవా కార్యక్రమాల్లో కాస్త వెనుకబడి ఉందని, సొసైటీలోని సభ్యులు విభేదాలు, వివాదాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా 7 సూత్రాలను విధిగా పాటిస్తూకలిసికట్టుగా సమాజ సేవా కార్యక్రమాల్లో మరింత మెరుగ్గా పనిచేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ గుంటూరు జిల్లా తెనాలి సబ్ కలెక్టర్గా పని చేసే సమయంలో ఐ ఆర్ సి ఎస్ రక్తదాన కేంద్రం కోసం స్థలం కోరినప్పుడు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో స్థలం కేటాయించారని, అక్కడ నేడు భవనం నిర్మించబడి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆనాడు వారు సహకరించిన తీరు మరువలేనిదన్నారు.ఐ ఆర్ సి ఎస్ కార్యదర్శి బి.శంకర్నాథ్ గత మూడు సంవత్సరాలుగా సొసైటీ చేపట్టిన రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు తదితర అంశాలను వివరించారు. తొలుత ఐ ఆర్ సి ఎస్ ఉద్యమ పితామహుడు హెన్రీ డోనాట్ చిత్రపటానికి అతిధులు పూలమాలలు, పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ను ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర పరిశీలకులు రామచంద్ర రాజు, కృష్ణాజిల్లా ఐఆర్సిఎస్ చైర్మన్ బాలాజీ కార్యదర్శి శంకర్నాథ్ ఘనంగా సత్కరించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావును, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ బాలాజీని, సమాజ సేవ బాగా చేసిన కొంతమంది సొసైటీ సభ్యులు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఆర్ఐఓ సాల్మన్ రాజు, పలువురు తహసీల్దారులను శాలువలు, జ్ఞాపికలతో ఇన్చార్జి కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఐ ఆర్ సి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# "ఆరోగ్యమే మహాభాగ్యం"



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక రామానాయుడుపేట గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు లో గల, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ వారి ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహములో, శ్రీ సత్య సాయి సేవ సమితి మచిలీపట్నం వారిచే, బాలికలకు, ఆరోగ్య సూత్రములు, ఈ యుక్త వయసులో వచ్చు సమస్యలు, సోషల్ మీడియా దుష్ప్రభావములు, సెల్ ఫోన్లు ఏ విధంగా వాడుకోవాలి అనే విషయంపై, అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా, శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్, పోతుకూచి ఆంజనేయ కుమార్ మాట్లాడుతూ, బాలికలు ఆరోగ్యంగా ఉంటే, ఆనందంగా ఉండటము, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని మీరు పాటించే ఆరోగ్య సూత్రాలతోనే, మీ జీవితాలు ఆధారపడి ఉంటాయని, తెలియజేశారు. స్వామివారి 100 వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా, కళాశాలలు, ప్రభుత్వ వసతి గృహముల యందు, ఈ విధమైన, క్యాంపులు నిర్వహిస్తూ, అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ,విలువలతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. అరుణ కాత్యాయని మాట్లాడుతూ, ఆడపిల్లలకి నెలసరులు ఎందుకు లేటుగా వస్తాయి, దానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించరి. డాక్టర్ వీరంకి రాజీవి మాట్లాడుతూ, ఇత్త వయసులో ఆడపిల్లలు ఆహార నియమాలను పాటించినట్లయితే, ఆరోగ్యంగా ఉండటమే కాకుండా భవిష్యత్తులో వివాహం అనంతరం కూడా, ఆరోగ్యంగా ఆనందంగా ఉండవచ్చునని తెలియజేశారు. డాక్టర్ నిఖిల మాట్లాడుతూ, చెవి ముక్కు గొంతులను మనం ఏ విధంగా, జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. డాక్టర్ శృతిక మాట్లాడుతూ, సోషల్ మీడియాలో వచ్చే ప్రతి దానిని మనం, పాజిటివ్ గానే స్వీకరించాలని, సెల్ ఫోన్లను కూడా చాలా జాగ్రత్తగా ఉపయోగించాలని, ప్రతిదీ మనకు ఉపయోగకరంగా ఉండే విధంగానే చూసుకోవాలి గాని, దీనిని అనవసరంగా వాడకూడదని తెలియజేశారు సర్వసాధారణంగా ఎటువంటి రోగములు మనకు రావడానికి అవకాశం ఉంది వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఎల్.సునీత, ఇంచార్జ్ వై వి ఎన్ మల్లేశ్వరి, తుర్లపాటి సాయి కృష్ణ చైతన్య, పోతుకూచి వరప్రసాద్, సేవాదల సభ్యులు, కొట్టే నాగమణి,రుక్మిణి, రాజేశ్వరి, ఎస్ నాగమణి, సరితలతోపాటు, వసతి గృహంలో ఉన్న బాలికలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులతో సెక్యూరిటీ పరంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకుల్లో సీసీ టీవీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ గార్డుల నియామకం, నగదు రవాణా సురక్షితత, ఆన్‌లైన్ మోసాల నివారణ, సైబర్ భద్రత వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి బ్యాంకు, ఏటీఎంల వద్ద నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి బ్యాంకు విధుల్లో నూతనంగా నియమించుకునే తాత్కాలిక, ఔట్సోర్సింగ్ పద్ధతి సిబ్బందికి ముందస్తు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేయాలి. అన్ని ఏటీఎంల వద్ద మంచి విజువలైజేషన్తో కూడిన సీసీ కెమెరాలు అమర్చాలి, వాటి పనితీరును పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలి. రాత్రి సమయాల్లో ఏటీఎం ప్రాంగణాల్లో చక్కటి వెలుతురుతో ఉండేలా ఏర్పాటు చేయాలి. ఏటీఎంల వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకం ఉండేలా చర్యలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితులలో పోలీసులకు వెంటనే సమాచారం చేరేలా అలారం లేదా లింకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. సీసీ కెమెరాలు మంచి కండిషన్లో ఉండాలని, డేటా కనీసం 30 రోజులు నిల్వ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు ఏటీఎం వద్ద కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజల ఆస్తి, ధనం సురక్షితంగా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం అవసరమని ఎస్పీ ఆర్ గంగాధరరావు పేర్కొన్నారు.

బ్యాంకులు ప్రజల ఆస్తులను భద్రంగా పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగినవిగా ఉండే విషయాన్ని గుర్తు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు చోటుచేసుకున్న కొన్ని మోసాల కేసుల వివరాలు సమావేశంలో ప్రస్తావించబడుతూ, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, డిఎస్పీలు సిహెచ్ రాజా, శ్రీనివాసరావు, ధీరజ్ నీల్, విద్య శ్రీ ఇతర పోలీస్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### ఎండి ఇస్మాయిల్ పదవీ విరమణ వీడ్కోలు సభలో వక్తల సందేశం



**ఎ. కొండూరు జూలై 31 ( మేజర్ న్యూస్) :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ఎ. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భరోతు పీక్లానాయక్ టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎ. కొండూరు మండలం చీమలపాడు కోపరేటివ్ సొసైటీలో (పిఏసిఎస్ లో) 42. సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా తన సేవలందించిన మొహమ్మద్ ఇస్మాయిల్ గురువారం తనపదవీ విరమణ చేశారని అన్నారు ఆయన సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు అలానే సొసైటీ సిబ్బందితో స్నేహపూర్వకంగా ఆప్యాయత ప్రేమానురాగాలతో. ఇస్మాయిల్ ఉండేవారని వారు పేర్కొన్నారు. ఉద్యోగం వచ్చిన తర్వాత పదవి విరమణ అనేది ఉద్యోగులకు సహజమని వారు పేర్కొన్నారు. అలానే గడ్డి కృష్ణారెడ్డి పిఏసిఎస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సొసైటీ ఆవరణలోరెండు మొక్కలు నాటారని ఆరెండు మొక్కలను ఎండి. ఇస్మాయిల్ వాటిని ఎంతో కృషి. నిబద్ధతగా పెంచారు అంతే నిబద్ధతగా విధి నిర్వహణలో అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. అలానే వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో. అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎండి. ఇస్మాయిల్ ను శాలువా పూల బొకే తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ ఆజాద్ మల్లాది యేసోబు సీఈఓ ఎలుగు. కుటుంబరావు కొండలరావు నాయకులు న్యాయంపల్లి రామకృష్ణ చీమలపాడు గ్రామ మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు మండల బీసీ నాయకుడు చీమలపాడు గ్రామ టిడిపి మాజీ అధ్యక్షుడు. బెజవాడ శంకర్ చీమలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కొండెపాటి సుబ్బారావు జంగా స్టాలిన్ జంగా కిషోర్ మేకల జాన్ (రామారావు) చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ షేక్ నాగుల్ మీరా (బంగారం)ఎ. కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోగులమూడి. రాంప్రసాద్ రెడ్డి (లాయర్) గంపలగూడెం మండల కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు సూపర్వైజర్. ఎ. కొండయ్య ఎ. కొండూరు మండలంలో ఉన్న పిఏసిఎస్ ల సీఈఓలు. సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు వివిధ పిఏసిఎస్ ల సిబ్బంది పదవీ విరమణ చేసిన ఎండి ఇస్మాయిల్ కు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# సంక్షేమం అభివృదే కూటమి లక్ష్యం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమమే కూటమి లక్ష్యం ధ్యేయం అని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమంలో భాగంగా ఏ కొండూరు మండలం కోడూరు గ్రామంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు విద్యార్థిని విద్యార్థులకు అమ్మకు వందనం వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు అలానే రాష్ట్ర అభివృద్ధి రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే విధంగా ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర పంచాయతీ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధి పై పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత డ్రైన్లు సిసి రోడ్లు నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు అలానే ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పనిచేస్తున్నారని అన్నారు అలానే ఏ కొండూరు మండలంలో రూ 49 కోట్లతో నిర్మిస్తున్న జలజీవన్ పనులను వేగవంతం అయ్యేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పుకొచ్చారు ఆగస్టు నెలాఖరుకల్లా మండలంలో ప్రతి ఇంటికి కృష్ణా జలాలు సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బరోతు పిక్లా నాయక్ జి రాంప్రసాద్ రెడ్డి వి సాంబశివరావు టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు ఎస్ నరసింహ యాదవ్ కోడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గిరి మండల తెలుగు రైతు అధ్యక్షులు గడ్డి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గిరి ప్రసాద్ పదవీ విరమణ శేష జీవితం ప్రశాంతంగా సాగాలి

### మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం నాగకుమారి

**పెడన, మేజర్ న్యూస్:** ఇప్పటివరకు సహ ఉద్యోగులతోనూ, పాలకవర్గం వాళ్లతోను మమేకమై నేడు పదవి విరమణ చేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ పిచ్చుక వెంకటగిరి ప్రసాద్ శేష జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గిరిప్రసాద్ దంపతులకు కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన దంపతుల చిత్రపటాలను బహుకరించారు. కార్యాలయంలో ప్రతి ఒక్కరితోను మమేకమై ఉండేవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ 8 వ వార్డు సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎల్. చంద్రశేఖర్ రెడ్డి, టి పి ఓ బళ్ల సుజన కుమారి, ఏఈ కాగిత సీతారామాంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం



**మొవ్వ మేజర్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అయ్యంకి గ్రామ శివారు కారకపాడు గ్రామంలో తొలి అడుగు- సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కాకుండా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూన్నరని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్.ఓ.సిల అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** అనారోగ్య బాధితులకు శస్త్రచికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) రూపంలో ఆర్థికసాయం మంజూరైంది. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 6గురు లబ్ధిదారులకు రూ.16.30 లక్షలు మంజూరయ్యాయి. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. జి.కొండూరుకు చెందిన ఎంపీటీసీ సభ్యులు కందుల ఏసురాజుకు రూ.8 లక్షలు, వెల్వడంకు చెందిన ఆరేపల్లి మాణిక్యమ్మకు రూ.2 లక్షలు, రంగాపురంకు చెందిన మల్లెల సాంబశివరావుకు రూ.2లక్షలు, చెరువు మాధవరంకు చెందిన నల్లగట్ల వెంకట కృష్ణారావుకు రూ.1లక్ష, రాఘవాపురంకు చెందిన పులిపాక సువార్తకు రూ.2.50 లక్షలు, కొండపల్లికి చెందిన మల్లెల రామకృష్ణకు రూ.80వేలు మంజూరయ్యాయి. ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారికి అందజేశారు. వారికి వైద్యసేవలు, శస్త్రచికిత్సలు, విజయవంతమై ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లపల్లి తహసీల్దార్‌కు ఇన్ఛార్జి కలెక్టర్ సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి సన్మానం అందుకున్నారు. మచిలీపట్నం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ వార్షిక సాధారణ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీకి నిధుల సేకరణలో సహకారం అందించినందుకు తహసీల్దారు సన్మానించి జ్ఞాపికను అందించారు. డీఆర్వో కె.చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివిఎస్. బాలాజీ, భవిరి శంకరనాథ్స్ ఉన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖకు నిధుల సేకరణలో విశేష సహకారం అందించిన చల్లపల్లికి చెందిన డీఆర్వో సిసి తూము వెంకటేశ్వరరావును ఇన్ఛార్జి కలెక్టర్, డీఆర్వో, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందిన ఏసుబాబు అభినందనీయులు : ఎమ్మెల్యే కుమార్ రాజా



**పెదపారుపూడి జులై 31 మేజర్ న్యూస్:** గత 34 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన కొలుసు ఏసుబాబు పదవీ విరమణ చేయడం బాధాకరమని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పెదపారుపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ గా పని చేస్తున్న కొలుసు ఏసుబాబు పదవి విరమణ సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమార్ రాజా మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందుతూ సుదీర్ఘకాలం పనిచేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అన్న తర్వాత పదవీ విరమణ తప్పదని అయినప్పటికీ ఆయన ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని కానీ వయసు రీత్యా పదవి విరమణ చేయవలసి వస్తోందన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏసుబాబు దంపతులను కుమార్ రాజా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు గోగం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎండిఓ జె.విమాదేవి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు పాల్గొని ఏసుబాబును సత్కరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పామర్రు జులై 31 మేజర్ న్యూస్:** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన మర్రెడ్డి అంజిరెడ్డి కుమారుని పెళ్లి వేడుకలలో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి అంజిరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## అధ్యాపకురాలి ఔదార్యం

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బహూకరణ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పాఠాలు బోధించటమే కాకుండా వారికి ఇతోధికంగా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తున్నారు పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు డా.ఓలేటి ఉమాసరస్వతి. ఇంటర్ చదువుతున్న 12 మంది విద్యార్థులకు గురువారం రూ.10వేల విలువైన స్టడీ మెటీరియల్ను ఇన్ఛార్జి హెచ్ఎం కె.సురేష్ చేతులమీదుగా బహూకరించారు. పాఠశాలకు సంబంధించిన ఏకో క్లబ్ యాక్టివిటీలో చురుకుగా ఉండే విద్యార్థులకు క్రీడాసామాగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థులకు చేయూత అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న తెలుగు అధ్యాపకురాలు ఉమాసరస్వతిని హెచ్ఎం, అధ్యాపక బృందం అభినందించారు. ఈ సేవా కార్యక్రమంతోపాటుగా డ్రాపవుట్గా ఉన్న శ్రీకాకుళంకు చెందిన ముగ్గురు విద్యార్థినిలను డా. ఉమాసరస్వతి పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్లో ఇంటర్మీడియట్ బైపిసిలో చేర్చారు.

# డాక్టర్ సిఎల్ ఉచిత కార్పొరేట్ వైద్య సేవలకు పాతికేళ్లు

### 25 ఏళ్లుగా డాక్టర్ వెంకట్రావు జన్మభూమి వైద్య సేవలు - 2 లక్షల మంది రోగులకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వైద్యో నారాయణో హరి అని పెద్దలు అంటారు. వైద్య రంగంలో దేశ స్థాయిలోనే ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌గా ఖ్యాతి గడించినా ఆయనకు తృప్తి లేదు. పుట్టిన తన సొంత గడ్డకు ఉచిత వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో వైద్య శిబిరం కోసం ఒక భవనాన్ని కూడా నిర్మించారు. తనతో పాటు ఎంతోమంది వైద్య రంగంలో హస్తవాసి గల వైద్య నిపుణులను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తీసుకొచ్చారు. వారితో తమ ప్రాంత ప్రజలకే గాక ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు ఏపీ, తెలంగాణాలోని లక్షలాది మంది రోగులకు తన ఉచిత వైద్య సేవలను అందిస్తూ అందరి మన్ననలను పొందారు ఆ డాక్టర్. ఆయనే గుడ్లవల్లేరుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు. ఆయన ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరం 1999లో ప్రారంభమైంది. అప్పట్నించి 25ఏళ్ల పాటు 2లక్షల మందికి పైగా రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య సేవలను అందించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ, షుగర్, బీపీ, ఆస్తమా, కీళ్లు, నడుము, మెడ నొప్పులు, అరికాళ్లు, అరచేతుల మంటలు, మల బద్ధకం, కామెర్లు, గుండె సంబంధ వ్యాధులు, కడుపు ఉబ్బరం, కిడ్నీలో రాళ్లు, తలనొప్పి, మానిసిక వైద్యం, చర్మ వ్యాధులు, జుట్టు సంబంధ రుగ్మతలు, దంత, నేత్ర, శుక్లాలు, క్యాన్సర్లు, సంతాన లేమి ఒకటేమిటి మరెన్నో రుగ్మతలకు వందలాది మంది ప్రముఖ డాక్టర్లతో కార్పొరేట్ వైద్య సేవలు అందచేస్తున్నారు. డాక్టర్ సిఎల్ వెంకట్రావు. పాతికేళ్ల పాటు వైద్య సేవలు అందిస్తున్న ఆయన్ను ఎంతోమంది వందలసార్లు సన్మానించారు.

**ఏ చిన్న అనారోగ్యం వచ్చినా : ఎస్.సుజాత, రోగి(పెద పాలపర్రు)**

ఏ చిన్న అనారోగ్యం వచ్చినా డాక్టర్ వెంకట్రావు వద్దకే వస్తాం. ఆయనంటే అంత నమ్మకం. మా ఇంట్లో ఒకడిగా వైద్యం చేయటంతో బాగా ఆయన హస్త వాసి మాకు దశాబ్దాలుగా నచ్చింది. ఎన్నో హాస్పటల్స్ ఉన్నా ఆయన దగ్గరకే మా ఊరంతా వస్తుంటాం. ఉచితంగా ఇన్నేళ్లు వైద్యం అందించటం ఎవరికీ సాధ్యం కాదు.

**పాతికేళ్లుగా వైద్య సేవలు ఆదర్శనీయం**

**హెచ్.దుర్గాభవాని, టెక్నీషియన్(ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, విజయవాడ)**

డాక్టర్ వెంకట్రావు తమ సొంత గడ్డపై పాతికేళ్లుగా వైద్య సేవలు అందించటం చాలామందికి ఆదర్శనీయంగా మారింది. వైద్య విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, హాస్పటల్స్ నుంచి ఇక్కడికి డాక్టర్లు వస్తున్నారు. అలాంటి మహా యజ్ఞంలో మేము కూడా పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది. అన్నేళ్ల పాటు ఓర్పుగా తమ ప్రాంత ప్రజలకు వైద్యం డాక్టర్ సీఎల్ మా వంటి వారితో కూడా అందించటం హర్షణీయం.

**ఉచిత వైద్యంలో పేదలకే ప్రాధాన్యత**

**డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్**



పాతికేళ్లు నా సొంత గడ్డపై అందించిన ఉచిత వైద్య సేవా ప్రస్థానంలో పేదల కు ఎక్కువ ప్రాధాన్యత దక్కింది. పేదలు, మధ్య తరగతి ప్రజలతో ఎక్కువగా నేను మమేకం అవ్వటంతో వైద్యానికి ఇక్కడికే ఎక్కువగా చొరవగా వచ్చి తమ రుగ్మతలకు వైద్య పరిష్కారం పొందుతారు. ఆపదలో ఉన్న వారికి వైద్య సా యం అందించటం అదృష్టంగా భావిస్తాను. అందుకే ఇంత కాలం సేవలు అందించాం. అలాగే ఈ పాతికేళ్ల వైద్య సేవా ప్రస్థానంలో ఎంతగానో సహకరించిన వైద్య యూనివర్సిటీలు, మెడికల్ కాలేజీలు, సూపర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్స్ యాజమాన్యాలు, ఎంతోమంది డాక్టర్లు, టెక్నీషియన్లకు కృతజ్ఞతలు

# తుమ్మలపల్లి బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్



**గన్నవరం, జూలై 31, మేజర్ న్యూస్ :** తనతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన రిటైర్డ్ లెక్చరర్ తుమ్మలపల్లి బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. తుమ్మలపల్లి బాపయ్య సంస్మరణ కార్యక్రమం విజయవాడలోని ఫన్ టైం క్లబ్ లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ వెంకట్రావ్ రిటైర్డ్ అధ్యాపకులు తుమ్మలపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రసాయనశాస్త్రాన్ని చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల సందేహాలను విడమర్చి చెప్పే వారని ఆయన బోధన వల్ల విద్యార్థులకు రసాయన శాస్త్రం అంటే ఆసక్తి కలిగేదని చెప్పారు. విద్యార్థుల మనసులో బాపయ్య చిరస్థాయిగా ఉండి పోతారని, ఆయన లేరన్న నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్న ఆయన బాపయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇచ్చిన హామీలలో ఏడాది కాలంలోనే పలు హామీలు నెరవేర్చాం



**పమిడిముక్కల జులై 31 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాది కాలంలోనే పలు హామీలను నెరవేర్చామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సుపరిపాలన లో తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా ఆయన పమిడిముక్కల మండల పరిధిలోని మంటాడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం తొలి నెలలోనే 4వేల రూపాయలకు పింఛను పెంచి, ప్రతి నెల 1వ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు ఇంటి వద్ద అందిస్తున్నామన్నారు. ఇప్పటికే సంవత్సరానికి మూడు సిలిండర్లను అందిస్తున్నామని, ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ తల్లికి వందనం నిధులను అందించామన్నారు. వ్యవసాయదారులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ఆగస్టు నెల 2 తేదీన 7వేల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఈ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. అంతేకాక ఎంతోకాలంగా అభివృద్ధికి నోచుకోని మంటాడ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే పలు సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అలాగే డ్రైనేజి సమస్యలు ఉన్నచోట తాత్కాలికంగా ఆ సమస్యలను పరిష్కరిస్తున్నామని, త్వరలో శాశ్వత పరిష్కారాన్ని కూడా కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. మంటాడ గ్రామం పరిధిలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, రెడ్డిపాలెం ప్రాంతాల్లో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో అంగన్ వాడి భవనం శిథిలావస్థకు చేరిందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులతో మాట్లాడి మరమ్మతులకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ రహదారి అధ్వానంగా ఉందని, డ్రైనేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగా రెండు మూడు రోజులలో తాత్కాలికంగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని తాను వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కుమార్ రాజా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, మైనేని ఇందిర, గ్రామ సర్పంచ్ నందమూడి వీరమ్మ, ఎంపిటిసి సభ్యురాలు రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు కుమ్మర రామారావు, పండలనేని రమణ, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్ఛార్జి తాడిశెట్టి నరేష్, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సనకా కిరణ్, గురజాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొండేటి సత్యనారాయణ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ బ్యూటీషియన్ నైపుణ్యత శిక్షణ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్,బ్యూటీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు ప్రారంభం ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మహిళా,శిశు సంక్షేమ అధికారిణి (సిడిపిఓ )పుష్పలత పాల్గొని కార్యక్రమం ను ప్రారంభించారుసహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన కోయ సుధమదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను నూజివీడు రోడ్డులోని మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో ప్రారంభించారు. మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఈరోజుప్రారంభంమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిడిపిఓ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి మహిళల ఆర్దిక అభివృద్ధి కి ఈ శిక్షణలు ఎంతో ఉపయోగ పడతాయని, గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు నైపుణ్యం, ఉపాదికల్పనకు మీకు ఎలాంటి ఖర్చు లేకుండా ఇలా శిక్షణ ఇవ్వడం ఈ ప్రాంతంలో మీ అందరి అదృష్టం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్చందంగా సమాజానికి సేవలందించే ట్రస్ట్ నిర్వాహకులకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనేక విధములుగా సమాజానికి సేవలందిస్తున్న కోయ సుధను అభినందించారుసుధ మాట్లాడుతూ ఈ శిక్షణ రెండు నెలలు పాటు జరుగుతుందని, ఆధునిక పద్దతిలో సులువుగా నేర్చుకొనేలా నైపుణ్యం పెంపొదింస్తామని,శిక్షణ అనంతరం ధృవీకరణపత్రం అందించి బ్యాంకులు ద్వారా ప్రభుత్వం అందించే ఎం ఎస్ ఎం ఈ,సబ్సిడీ,డ్వాక్రా లోన్స్ అందేలా సహకరించి యూనిట్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్దికంగా ఎదిగేలా కృషి చేయడమే ట్రస్ట్ ఉద్దేశ్యమని ఈ క్రమంలో సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో జూలకంటి ప్రసాద్,ట్రస్ట్ కార్యదర్శి సగ్గుర్తి విజయలక్ష్మి, కోశాధికారి ద్రోణావల్లి విజయలక్ష్మి, ట్రైనర్స్ అధికసంఖ్యలో మహిళలు,ట్రైనర్స్ పాల్గొన్నారు.




## మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:** పట్టణం లో గల బాబు జగజ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో గురువారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్మన్ మండవ కృష్ణకుమారి ఆధ్వర్యంలో సాదా సీదాగా నిర్వహించారు. కమిషనర్ లోవరాజు పర్యవేక్షణలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యంగా నందిగామ పట్టణంలో చేపట్టబోయే డ్రైన్లు, సిసీ. రోడ్ల. నిర్మాణం, మంచినీళ్ల పైపులైన్లు, కరెంటు స్తంభాల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించి న 43 అంశా లకు సంబంధించి పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. మంచినీరు, టిట్కో ఇళ్ళ నిర్మాణం తదితర అంశాలపై అధికార - ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల మధ్య కొద్దిసేపు వాదోప వాదనలు జరిగాయి. ప్రతిపక్ష కౌన్సిలర్లు యాకూబ్ అలి, కిరణ్ మాట్లాడుతూ నందిగామ పట్టణం లో కొరత లేకుండా అందరికీ మంచినీరు అందించాలి, టిట్కో ఇళ్ళు త్వరితగతిన నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలి అని డిమాండ్ చేశారు.

అధికారపక్ష కౌన్సిలర్ సభ్యులు అమరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ 5 సంవత్సరాల కాలం లో టిట్కో ఇళ్ళు ఎందుకు నిర్మించలేక పోయారని ప్రశ్నించారు. ఛైర్మన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం అయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల లో ఉన్న విషయం అందరికీ తెలిసినదే నని టైం పడుతుందని శాసనసభ్యులు సౌమ్య సహకారంతో ముందు ముందు రోజులలో అన్నీ పనులు పూర్తి చేస్తామని అన్నారు. కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమం లో మిగిలిపోయిన పనులు పూర్తి చేస్తామని, అందరికీ మంచినీళ్లు అందించే దానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు, ఏఇ.శ్రీనివాసరావు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ సామర్థ్యాన్ని పరిశీలించిన అధికారులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీలో గల మంచినీటి వాటర్ ట్యాంక్ సామర్థ్యాన్ని పరిశీలించారు. గురువారం గ్రామీణ మంచినీటి విభాగం డి ఈ బిహెచ్ది ప్రసన్న ఏఈ భోగాది జగత్ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తో కలిసి వాటర్ ట్యాంకులు పరిశీలించారు. వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరడంతో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ డి ఈ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పరిశీలించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బి అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ ప్రభు ప్రభాకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వరద పరిస్థితిని పరిశీలించిన తెలుగుదేశం నేతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృష్ణానది వరదల కారణంగా కోతకు గురవుతున్న పాత ఎడ్లంక దీవిని గురువారం సాయంత్రం తెలుగు దేశం నేతలు సందర్శించారు. పార్టీ సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్, దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావుల నేతృత్వంలో ఎడ్లంక గ్రామాన్ని సందర్శించిన తెలుగుదేశం నేతలు గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు గడచిన అయిదేళ్లుగా గ్రామం పూర్తిగా కోటకు గురయి పలు ఇళ్లు నదిలో కలసిపోయాయని ఆందోళన వ్యక్తం చేయగా గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో ఎడ్లంక ప్రాంతంలో ఇసుక బుసక తవ్వకాల కారణంగా నది దిశ మార్చుకుందని, ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం ఇప్పటికే అధ్యయనం చేసిందని, రాబోయే కొద్ది కాలంలో నది కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు గ్రామ మాజీ సర్పంచ్ పితా వెంకటేశ్వరావు,పర్చూరి దుర్గాప్రసాద్,బండే రాఘవ, కనగాల సత్యంబాబు, కొల్లూరి వాసు, మేడికొండ విజయ్, ఇమ్మనియేలు గ్రామస్థులు



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పదవీ విరమణ సన్మానము

జి కొండూరు మేజర్ న్యూస్ బీ ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం జి కొండూరు గ్రామంలో జడ్పీ పి పి హెచ్ హై స్కూల్‌లో యోగ, పి ఈ టి ఉపాధ్యాయులు గా ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణ తో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి కి దక్కుతోందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎం శ్రీలత అన్నారు స్థానిక ఎస్ ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా 28 సంవత్సరాల సుదీర్ఘమైన సేవలు అందించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు పిడి సీజర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు ఏపీ ఎస్ ఎ పి ఇ అసోసియేషన్ తరపున వ్యాయామ ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల స్థలదాత శంకర్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగమల్లేశ్వరరావు సేవలు అభినందనీయం



**విజయవాడ మేజర్ న్యూస్:** విజయవాడలోని 8(ఎ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్ సిసి లో చౌకీదార్‌గా పనిచేస్తున్న కె. నాగ మల్లేశ్వరరావు పదవీ విరమణ చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆయనను సత్కరించి వీడ్కోలు పలికారు. కె. నాగ మల్లేశ్వరరావు మాజీ సైనికులు, ఆయన మే 18, 1982 నుండి మే 30, 2001 వరకు సైన్యంలో పనిచేశారు. ఆ కాలంలో ఆయన సైన్యం నుండి రిలీవ్ అయిన తర్వాత 1999లో కార్గిల్ యుద్ధంలో కూడా పాల్గొన్నారు. ఆయన డిసెంబర్ 20, 2001 నుండి జూలై 31, 2025 వరకు ఎన్ సిసి విభాగంలో చౌకీదార్‌గా నియమితులయ్యారు. అప్పటినుంచి పనిచేస్తూ పలువురి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా విజయవాడలోని 8(ఎ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ అజిత్ సింగ్ రథీ, ఎపి నాన్-గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యా సాగర్, హెడ్ క్లర్క్ గంగాధరరావు, పఠాన్ ఖాసిం ఖాన్, విజయవాడలోని 8(ఎ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్ సిసి లోని అన్ని పిఐ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నాగ మల్లేశ్వరరావును సత్కరించి వీడ్కోలు పలికారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రెంటపల్లి వారి పెళ్లిసందడిలో గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామ టీడీపీ నాయకులు రెంటపల్లి చిట్టిబాబు, దేవమణి దంపతుల కుమారుడు రాజేంద్రప్రసాద్ వివాహం శివపార్వతితో జూపూడిలోని వారి నివాసంలో గురువారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు-ఐనపూరు రహదారికి మరమ్మతులు చేయించిన నాయకులు



**పమిడిముక్కల జులై 31 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూడేరు నుండి ఐనపూరు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు చొరవ చూపి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఘంటా సురేష్ సహకారంతో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూడల శ్రీనివాసరావు, పార్టీ కార్యదర్శి చీలి రమేష్, మురళి తదితరులు పర్యవేక్షణ జరిపి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. దీంతో కూడేరు నుండి ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్ర బాబుతోనే ఆంధ్రప్రదేశ్ ప్రగతి సాధ్యం

**నాగాయలంక జులై 31 మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాదిలో జరిగిన కూటమి ప్రభుత్వ పరిపాలనపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో గత వైసిపి పాలనలో ధ్వంసమైన అభివృద్ధిని చక్కదిద్ది రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేసత్తా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉందని బిసి నేత టిడిపి కృష్ణాజిల్లా కార్యదర్శి లకనం నాగాంజనేయులు అన్నారు. గురువారం నాగాయలంక మండల పరిధిలోని కమ్మనమోలు, మర్రిపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన-తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.సంవత్సర కాలం లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలను మండల పార్టీ అధ్యక్షుడు మెండు.లక్ష్మణరావు దివి ఏఎంసి డైరెక్టర్ ఉప్పల.ప్రసాద్ తో కలిసి ప్రజలకు వివరించినారు. సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాలను గడప గడపకు తిరుగుతూఅందించినారు. ఐదు ఏళ్లపాటు రాష్ట్రంలో అవినీతి అశ్రిత పక్షపాతం, విధ్వంసం తో కూడినపరిపాలనచేసిజగన్మోహన్ రెడ్డి ఇప్పుడు నీతికబుర్లు చెబుతున్నాడని ఎద్దేవాచేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరిగిన మద్యంకుంభకోణంలో నిజాలు ఒక్కొక్కటి బయటకువస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. నాడు అప్రజాస్వామిక విధానాలతో



అప్రతిహతంగా సాగించిన నియంతృత్వ పరిపాలనను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్ లను విమర్శించే నైతిక అర్హత వైసీపీకిలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాడేపల్లి వెంకటపాపారావు, కోలా వెంకటేశ్వరరావు, సనకా సురేష్,మద్ది వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, బొమ్మిడి ప్రసాదరావు, ఈవూరి నాగార్జున,చింతా.శంకర్రావు, నాగులపాటి పాండు, సిరివెళ్ల నాగరాజు,సుధాకర్ తెలుగుదేశంపార్టీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించినారు.

# జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విచారణ

**తాడంకి పరిధిలో పుట్టుకు వచ్చిన రియల్ ఎస్టేట్ వెంచర్ - నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యక్షమైన విద్యుత్ లైన్లు?**






(మొదటిపేజీ తరువాయి)

యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టిఐ, సహా. చట్టం. కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ విజిలెన్స్ విచారణ - ప్రశ్నలు - జవాబులు వెనుక విషయాలు వివరణలోకి వెళితే..!

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం తాడంకి గ్రామ పరిధిలో సర్వే నం.150/1బిలోని 2.065 ఎకరాల భూమిలో ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ పుట్టుకు వచ్చింది. పువ్వు పుట్టగానే పరిమళించినట్టు ఎటువంటి అధికారిక అనుమతులు లేని ఆ వెంచర్ లో శరవేగంగా విద్యుత్ శాఖ లైన్లు ఏర్పాటు చేయడం మెరుపు వేగంతో కరెంట్ సరఫరా చేయడం జరిగింది. ఇలా దగదగా విద్యుత్ వెలుగులతో కనిపించే రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ప్రభుత్వ శాఖ అనుమతులు ఉండి ఉంటాయని అమాయక ప్రజలు భావిస్తూ ఫ్లాట్ కొనడం, ఆపై నిర్మాణాలు మొదలు పెడితే ఇబ్బందులు ఎదురవడం పరిపాటి. ఈ నేపథ్యంలో తాడంకి లో అక్రమ లేఅవుట్ లో ఏపీ సీ ఆర్ డి ఎ నాన్-అప్రూవ్డ్ లే అవుట్‌లలో అనధికార విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సంబంధించి జంపాన శ్రీనివాస గౌడ్ గౌరవ లోకాయుక్తను ఆశ్రయంచడంతో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కు సంబంధించిన అంశంపై వివరణ కోరడం దానిపై శాఖ పరమైన విచార ణకు యం.డి.ఆదేశించడం చకచక జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎపిసి పిడిసీ ఎల్ విజయవాడ ఎంక్వైరీస్ కార్పొరేట్ కార్యాలయం నుండి మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎంక్వయిరిస్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ సయ్యద్ ఆసిఫ్, పర్సనల్ ఆఫీసర్ జి.మారుతి గురువారం సాయంత్రం పమిడిముక్కల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయా నికి విచ్చేసి ఫిర్యాదు దారులు జంపాన శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో విద్యుత్ శాఖ అధికారులను సిబ్బందిని ఫిర్యాదు అంశంపై మౌలికంగా విచారణ చేశారు. తాడంకిలోని నాన్-అప్రూవ్డ్ ఏపీ సీఆర్ డీఎ లేఅవుట్‌లలో అనధికార లైన్ల ఏర్పాటు నిజమేనా ? అధికారికంగా విద్యుత్ స్తంభాలు ఎందుకు ఏర్పా టు చేశారు ? సంబంధిత భూమి యాజమాన్యానికి సంబంధాలు ఏమిటి ? వంటి ప్రశ్నలు వేసి సమాధానాలు లిఖిత రూపంలో సేకరించినట్టు తెలుస్తోంది. దాదాపు మూడు గంటల పాటు విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహించారు. విచారణలో పామర్రు ఏ.డి.యి. సుందర రావు, పమిడిముక్కల అసిస్టెంట్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ హాజరయ్యి విచారణా అధికారులకు వివరాలు తెలియజేశారు. విచారణ నివేదికను ఎ పి సిపిడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌కు అందజేయనునట్టు విచారణ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టిఐ కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, ఉయ్యూరు మండల కన్వీనర్ బొల్లా శివపార్వతి, పమిడిముక్కల మండల కన్వీనర్ సాకే రాములమ్మ పాల్గొన్నారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఇతర అధికారులతో కలిసి అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కలెక్టరేట్ నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పలు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు రెండవ తేదీన ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవంపై చర్చించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్), నీటి వనరుల పునరుద్ధరణ, మరమ్మతులు తదితర అంశాల పురోగతిపై కలెక్టర్లతో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు మనోహర్ రావు, జె జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, సిపిఓ ఎస్ భీమరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేపట్టిన సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు





**విజయవాడ, జులై 31, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన చోరగుడి జాక్సన్ బాబు యొక్క వీడ్కోలు సమావేశాన్ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించడం జరిగింది. 30 సంవత్సరాలు విధిగా తన భాద్యతలను నిర్వర్తిస్తూ తనదైన శైలిలో సేవలు అందించిన చోరగుడి జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియజేస్తూ తను సేవలకు గుర్తుగా సమాచార శాఖ ఉద్యోగులంతా కలిసి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత మాట్లాడుతూ, జాక్సన్ బాబు దాదాపు 30 సంవత్సరాల పాటు నిర్విరామంగా పబ్లిసిటీ అసిస్టెంట్ గా సేవలు అందించారని, ఉద్యోగ రిత్యా ఎన్నో రోజులు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిన సందర్భంలో కూడా సంయమనం కోల్పోకుండా భాద్యతలు నిర్వర్తించారని తెలియజేస్తూ పదివి విరమణ చేపడుతున్న జాక్సన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియచేసారు. పబ్లిసిటీ అసిస్టెంట్ గా జాక్సన్ బాబు అందించిన సేవలు ఏంటో గొప్పవని, టెక్నాలజీ పూర్తిగా అందుబాటులో లైని రోజుల్లో ప్రభుత్వం తమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి పబ్లిసిటీ అసిస్టెంట్ లను విరివిగా ఉపయోగించుకునే వారని, అటువంటి సమయంతో సంబంధం లేకుండా పనిచేయాల్సి వచ్చిన జాక్సన్ బాబు ఎంతో ఓర్పుగా చేసేవారని, పుష్కరాలు, వరదలు వంటి అనేక సందర్భాల్లో కలిసి పనిచేశామని ఇక పైన ఆయన సేవలు దూరమవడం బాధాకరం అన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార కేంద్రం విజయవాడ సహాయ సంచాలకులు ఎమ్. భాస్కర్ నారాయణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల పాటు తానూ జాక్సన్ బాబు కలసి పని చేశామని, తన పనిని ఎంతో ఓర్పుగా నిర్వర్తిస్తారని, చేసే పనిలో ఎటువంటి లోపాలకు చోటివ్వకుండా ఎంతో సహకారం అందించేవారని తెలుపుతూ జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియచేసారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డెప్యూటీ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరామరాజు గౌడ్, నారాయణ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ సుదర్శన్, ఎన్ టీ ఆర్ జిల్లా సమాచార శాఖ డిఐపిఆర్ఓ రమణ, డిపిఆర్ఓ మోహన్, డివిజనల్ పిఆర్ఓ రవి, ఎవిఎస్ ప్రసాద్, తదితర సిబ్బంది హాజరయ్యారు..



## ప్రణవ్ సాయికి జర్నలిస్టు నేతల ఆశీస్సులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ కురేటి సతీష్ మేనల్లుడు ప్రణవ్ సాయి నూతన వస్త్ర బహుకరణ వేడుక గన్నవరం ఎబి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు తాడి రంగారావు, టీవీ రంగారావు తదితరులు పాల్గొని చిరంజీవి ప్రణవ్ సాయికి హార్దిక ఆశీస్సులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై, వేడుకను శుభాకాంక్షలతో ఉల్లాసంగా జరిపారు.

## స్పెషల్ ఏబిల్డ్ కోసం అన్న క్యాంటీన్లో ర్యాంపు నిర్మాణం




**విజయవాడ కార్పొరే షన్, మేజర్ న్యూస్ :** స్పెషల్ ఏబిల్డ్ కోసం అన్న క్యాంటీన్లో ర్యాంపు నిర్మించారు విజయవాడ నగర పాలక సంస్థ కమి షనర్ ధ్యానచంద్ర. గురువారం సాయం త్రం గాంధీనగర్, ధర్నా చౌక్ అన్న క్యాంటీన్‌ను రాంపు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఉద్దేశంతో. స్పెషల్ ఏబిల్డ్ కోసం అన్న క్యాంటీన్లో ర్యాంపు నిర్మించారని తెలిపారు. నగర పరిధి లో గల 11 అన్నా క్యాంటీన్లో కూడా రాంపులు ఏర్పాటు చేశారని తెలిపారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ, బసవతారకం సీఈవో కృష్ణయ్యలను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ/ఢిల్లీ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు గురువారం విచ్చేసిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సీ.ఈ.వో డాక్టర్ కూరపాటి కృష్ణయ్యలను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బాలకృష్ణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి రాబట్టాల్సిన నిధులపై చర్చించుకున్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999